# మహిషాసుర మర్దని శతకము



# కవి పరిచయం:

దిట్టకవి రామచంద్ర కవి గారు దిట్టకవి నారాయణ కవి గారి పుత్రుడు. ఈయన వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు వారి ఆస్థానంలో ఉండేవారు అని తెలియవస్తోంది.దిట్టకవి రామచంద్ర కవి గారు వ్రాసిన మరి కొన్ని శతకములు ఇవిగో

ఉద్దండరాయ శతకము,

మహిషాసుర మర్దని శతకము

రఘుతిలక శతకము

రాజగోపాల శతకము

హేలావతి దండకము

మొదలగునవి. కవిగారి ఇతర వివరాలు, రచనలు మీకు తెలిస్తే, నాకు తెలియపరచమని విన్నపము

**Keywords: telugu lO Satakamulu, diTTakavi rAmachandra kavi, mahishAsura mardani Satakamu, mahishAsuramardini Satakamu, uddandarAya Satakamu, rAjagOpAla, hElAvatI, vAsireDDi vEnkaTAdri nAiDu**

శ్రీరస్తు.

దిట్టకవి రామచంద్రకవిప్రణీత

# మహిషాసురమర్దనిశతకము.

---

ఉ. శ్రీవనితాసరస్వతులు చిత్తమెలర్పఁగఁ గ్రేవలన్
భవ, ధ్యానమెఱింగి సేవనెఱపన్ సురపంక్తి
భజింప లోకముల్, వావిరి నేలు నీకు నను
వారము మ్రొక్కుదు హృద్యపద్యగ, ద్యావళి
నామతించి మహిషాసురమర్దని పుణ్యవర్ధనీ. 1

ఉ. ఔనని యాజగజ్జనకుఁడైన మహేశునకంటె
లెస్సగాఁ, బూని సమస్తలోకములు పోషణ
జేసెడి తల్లివౌకదా, జానుగ నన్ను షణ్ముఖుని
చాడ్పున మన్ననసేయవమ్మ నీ, కానతిసేతునమ్మ
మహిషా... 2

ఉ. తారకపర్వతాగ్రపరిశోఃపరిపుష్పితసత్కదంబకాం
తారసభాంతరస్థలసుధాకర రత్నమృగేంద్రపీఠి
పైఁ, జేరి జగంబు లేలుశశిశేఖరగేహిని వైన
నిన్నుఁ జె, న్నార భజింతునమ్మ మహిషా... 3

చ. అమరులు నీకుసైన్యతతు లాగమముల్ స్తుతివంది
పాఠకుల్, రమ చెలికత్తె శారదచిరంటివి సురా
లయముఖ్య సర్వలో, కములకు నీవ యీశ్వరివి

కావున మ్రొక్కెద నీపదాబ్జదా, స్యము దయ
సేయవమ్మ మహిషా... 4

చ. శుభములొసంగ సత్కరుణఁజూడ నిఁకెవ్వరు
నీకెచెల్లు వి, శ్వభరిత లోకదంబ వనవాసిని
లోనుని కాసినీ నిజం, బభినుతిజేతు నీపదము
లాత్మదలంచి యహర్నిశంబు నా,కభయమొసంగు
మమ్మ మహిషా... 5

చ. అకలుషవృత్తి నిన్ గొలుచునంతనె యెంతటి
వానికైనన, మ్మికజనియించి కష్టముశమించి ఫలిం
పకయున్నె మేలుమేల్, ప్రకటసుఖంబు కంబుసు
గళాబగళా యఖిలాండకోటినా, యకివిగదమ్మ
మహిషా... 6

చ. నిమిషమమాత్ర మింతె మది నిన్నుఁదలంచిన
వాని కెన్నఁడున్, శ్రమజనియింప దెన్నఁడు
సుఖంబుగ సన్మణిపీఠి నిల్పి తా, నమితసువర్ణపుష్ప
ముల నర్చనఁజేసెడు పుణ్యమూర్తి భా,గ్యము
తరమా నుతింప మహిషా... 7

ఉ. నీసరివేల్పునీవె మఱినిన్న దినమ్మినవానికెన్నఁడున్,
వీసరపోవ దెన్నఁడును విశ్రుతసంపద లోకదం
బనం, వాసిని లోమదంబ ననువారము నీకరు
ణారసంబుఁ జే,రాసయొనర్చినాఁడ మహిషా...

చ. దమితుల మర్త్యకోవళి కదంబవనంబు నివాసమిందు
ఖం, డము తలపువ్వు భూషణ మనంతుఁడు చేతు
లకుం త్రిశూలచ, క్రములును బ్రహ్మాదండభిదు
రంబులు సాధనముల్ మహోగ్రసిం, హముగద
వాహనంబు మహిషా... 9

ఉ. ఆసరసీజనేత్ర హారహాటకగర్భుల కెన్నరానినీ,
వాసిదలంచిచూడఁగ నవాఙ్మతి మానసగోచరం
బగుణ్, నీసరిమేటి నీవెకద నీశోకలక్ష్యమె చండ
ముండభం, డాసురఖండనాప్తి మహిషా... 10

చ. శరణని వేఁడినాఁడ ననుసాదు మటంచుఁ దలంచి
నాఁడ నీ, వరతనయుండనౌట నను వారము
నెమ్మది నమ్మినాఁడ నుం, దరకరుణాకటాక్షకలితా
లలితాలలితారిగర్వసం, హారవికటాట్టహాసమహి
షా... 11

ఉ. ఎక్కడివాఁడవీ వనక యుంచుక నీకరుణారసంబు
నా, దిక్కునఁ బాదుకొల్పి ప్రణిధిస్థితిగైకొని
రెక్కలోవిడం, ద్రొక్కవె యిక్కడోయములు?
మ్రొక్కెద మ్రొక్కెదఁ బెక్కుమాఱు లో,
యక్క భరింపవమ్మ మహిషా... 12

ఉ. జన్మత నాయెడంగలదు సత్యముగా జననీ ప్రభా
వసో, జన్మము నీవుదాల్పు మిఁక సంశయమేటికి

నీకృపాప్తిచే, ధన్యుఁడనైతి నీమృదుపదంబు
నమ్మినవాఁడనైతినీ,కన్యుఁడఁగానుసుమ్ముమహిష

ఉ. ఎల్లిదమేల యమ్మ కృపయేర్పడ మాఱ్పడఁ జూ
నట్టినా, తల్లివి నీవెగాన బహుళథా భవదంఘ్రు
నాశ్రయించె నా, యుల్లము నెల్ల వేలుప
నొల్లక వేల్లితఫుల్లమల్లికా, హల్లకనీలవే
మహిషా...

ఉ. ఎవ్వనిపట్ల నీకరుణ యుంచుకగల్గునో వా
న్నైఱా, నివ్వటిలున్ సిరుల్ యశమునిం
కృతార్థతగల్గు శాత్రవుల్, దవ్వగుదుంద్రు స
ముగదాయిది కావున నిన్నెగొల్తునో, య
నిరంతరంబు మహిషా...

ఉ. పొందుగ స్తన్యపానపరిపూరితుఁడై గుహాఁ
బ్బి ముందఱన్, బెందులుద్రొక్కఁ దన్మఖశిం
ముద్దొనరించి మానసా, నందముతోడఁ గ
నెడినాఁటిదయాస్మృతి నాపయిన్ విని, వ్వ
మొనర్పవమ్మ మహిషా...

ఉ. అమ్మలయమ్మ నీ వలరుటమ్ములవాఁ డగువాని
ల్చురో, స మ్మలరారు వెండిమలసామికి నే
సానివమ్మ నా, యమ్మగునీకు భక్తజనతావనవె
మలరాచపట్టినా, యమ్మవు నీవెసుమ్ము మహి.

ఉ. నీమహనీయసత్కరుణ నిర్మలమౌగద నీప్రభావ
ముల్, స్థేమమెలర్ప సేవకవిధేయములౌగద
ప్రోవుమింక నన్నోమికచేసి యోలలిత యోభ్ర
మరాంబిక యోభవాని యో,హైమవతీమదంబ
మహేశా.... 18

ఉ. మానుగ నీవు నీశ్వరుఁడు మత్పితృదేవతలైనఁ
జాలు మీ, కేను తనూభవుండనయి యింపుగ
మీకరుణామృతంబు నే, బూనెడిసొమ్ము తెమ్మ
నుచుఁ బోరొనరించి గ్రహింతునమ్మ మీ, కానతి
సేతునమ్మ మహేశా... 19

ఉ. దక్షత నన్నపూర్ణయును ధన్యయశంబువహించి
కాశిలో, భక్షణసేయఁ దం చమృతపాయస
మాశించువారికెల్లఁ బ్రత్యక్షముగా నొసంగు
చుఁ బ్రియంబున లోకము లేలుశ్రీవిశాలాక్షివి
నీవెసుమ్ము మహేశా... 20

ఉ. పోలఁ గపాలమాలికలు బూని విభూతిధరించి
మించి శ్రీశైలమునందు శంకరునిసన్నిధిఁ బెన్ని
ధివోలె లోకముల్, పాలనసేతు వీవు ప్రతిభన్
భ్రమరాంబ యనం దనర్చి యో, శైలబిలార్చి
తాంఘ్రి మహేశా... 21

ఉ. తోరపుహేలచేఁ గనకదుర్గయనన్ బెజవాడ

లోపలఁ, జారుసువర్ణమూర్తివయి శైలతలం
బున నిల్చి కార్యని, ధారణధర్మమర్మకు వరంబు
లొసంగినతల్లి నిన్నుఁ జె, న్నార భజింతునమ్మ
మహీషా... 22

చ. చలమున లంకలోపలను శాంకరినావిలసిల్లి రక్క-
సుల్, గొలువ సమస్తలోకములఁ గూరిమిఁ నేలు
దువమ్మ చిన్నివె, న్నెలదొరపూవుపెన్నెఱుల
నెక్కొనుతల్లి తనూలతాజితా, త్యలఘుసువర్ణ
వల్లి మహీషా... 23

ఉ. తాళదళైకకర్ణికలు దాలిచి వేసవి చందమా
మయుఁ, వ్యాళకలాపముల్ చిఱుతవన్నియ
చీరెలు భూతిరేఖలుఁ, జాల నలంకరించు
కొని చక్కనిబొబ్బ మెకంబునెక్కి వాహ్యాళి
యొనర్చుతల్లి మహీషా... 24

చ. అమృతపయోధితీరమున నంచితకాంచనరత్నపీ
ఠిపై, నమరులుగొల్వ బిల్వవనమందు సురద్రుమ
మూలసీమ సంభ్రమమెసఁగఁ వసించి గరిమఁ
జగమేలుచున్ననిన్ను నిత్యము భజియింతు
నమ్మ మహీషా... 25

ఉ. కోమలనీలవర్ణపటుగుప్తనితంబిని వై సువర్ణరే
ఖామహనీయతాళదళకర్ణికనింపుదలిర్పఁబూని సో

ద్దామధృతిఁ జగత్త్రయము ధన్యతనే లెడుతల్లి
నీవెగా, శ్యామలనాఁదలిర్చి మహిమా... 26

ఉ. సంకుమదాభిచర్చితకుచద్వయ యోరమణీయర
త్నతా,టంకని యోవిశాకరవిడంబనకృన్ముఖబింబ
యోమహా, శాంకవిభూషణాంగి భవదర్భకు
నం గరుణించుపట్లని,ట్లంకిలిసేయు టేల మహి...

ఉ. లాలితరత్నవీణ సుపలాలనఁ జేయుచు మందహా
సయు,క్తాలపనైకగీతముల నర్మిలిఁ బాడుచు శంభు
సన్నిధిఁ, జాలవిలాసమొప్ప సురసంజలరంజిల
నాట్యకేళిచే, హాళిదనర్చుతల్లి మహిమా... 28

ఉ. స్వాదురసాప్తిగీతములు సల్పెడువేళ విలాసవై
ఖరిఁ, మేదుర నీపపుష్పపరిమిశ్రితచందనపుష్ప
మాలికల్, మోదముచే ధరించి నయముం
బ్రియముం బ్రకటించి శంభుచే, నాదృతిఁ గాంచు
తల్లి మహిమా... 29

ఉ. ఆతతపత్కృపాప్తి ననునాదృతిసేయఁగదమ్మ శే
ఖరీ, భూత సుధాంశుబింబ పరిభూషితచూళిక
వైనశ్రీజగ,న్మాతవు నీవు శంభుఁ జెనుమాపితవేద
ముల్గట్లపల్కు, నా,హా తలిదండ్రులందు మహి...

ఉ. కామమహీపతిస్ఫురితకార్ముకరూపవిరాజమానసు
భ్రూ మహనీయవల్లికకుఁ బుష్పమనన్ గమనీయ

రోచనో, ద్దామలలామ మాస్యమునఁ దాల్చిననీ
మహనీయమూర్తినే, నామతి సేతునమ్మమహిమా...

ఉ. మంజులఫాలికాకలిత మౌక్తికకాంతులసంతతుల్
నెఱా,రంజిలుగండభాగముల వ్రాసినకస్తురి గ్రాలు
తేంట్లమ్రోఁ, తం జిగియైనతంత్రిసెనదంబునగీతము
లుగ్గడించునీ, కంజలిసేతునమ్మ మహిమా... 32

ఉ. తానల మొప్ప వల్లకిని దంత్రులగోటను మీటు
నప్పు డెం,తో వెస గర్ణభూషణము లుయ్యెల
లూఁగఁ గ్రమక్రమంబునన్, గేవలమాధురీమ
హితగీతులఁ బ్రీతుని జేతు వీశ్వరున్, పావని
శుద్ధిగూర్చి మహిమా... 33

ఉ. దివ్యసురామదోచ్ఛలిత దీర్ఘదృగంచలమైనమో
మునన్, నవ్యములైన మోదకకణంబులు దోఁచె
ననం దనర్చి సం,భావ్యము లైనముత్తెము
లభాసిలు ముంగరగల్గుతల్లి నీ, వవ్యయమూర్తి
వమ్మ మహిమా... 34

చ. నలువున మందమందముగునవ్వున ముద్దరమైన
మోమునన్, సలలితమౌక్తికాప్తిఁదగు సద్రద
పాళికిఁ బాటలచ్ఛద,చ్ఛలనతఁదాల్చి వీడియవుఁ
జాయల వాతెఱసొంపు బెంపునిం,పలరెడుతల్లి
నీవ మహిమా... 35

ఉ. ఆకమనీయదివ్యనవయౌవన చంద్రకళోదయంబు
చేఁ, బ్రాకటలీలయౌ జలధిపై కొనఁ దత్పరిదృశ్య
కంబు బి, బ్బోకవదాత్మకంధరము బొల్పెసలారఁ
దనర్చుతల్లి నీ, యాకృతిసంస్మరింతు మహిషా...

చ. విలసితరత్నముద్రికలు వ్రేళ్ళధరింపఁ దదీయదీధి
తుల్, వలకొని సాంధ్యరాగములధర్మముఁ దాలి
చి కెంజిగుళ్ళలీ, లల నఖపంక్తికిం జిలుగులత్తుకగాఁ
గళలుబ్బుతల్లి న, న్నలరఁగఁ జేయవమ్మ మహి
షా... 87

ఉ. మేదురరూపయౌవనసమృద్ధియనం దనరారువా
ర్ధికిన్, క్షోదవుఁబూఁతగల్గు చనుగుత్తులవ్రేగునఁ
దూఁగుకొనునై, ఖేదములౌతరుల్ తరళవీచులు
గా విలసిల్లుతల్లి న, న్నాదుకొనంగదమ్మ మహి
షా... 88

చ. పరగ గభీరనాభి యనుబావికిఁ గ్రేవఁ దనర్చు
నాచుక్రొం, బోరయననొప్పు నాయుదరభూషణ
మై విలసిల్లుసత్కటీ, నిరుపమసూత్రనిక్వణన నిర్జిత
మారగుణార్భటి మనో, హరనిధి వైనతల్లి
మహిషా... 89

చ. చెలువుగఁ బద్మరాగములు చెక్కినచక్కని మేఖ
లన్ సముజ్జ్వలమగుశ్రోణిచేఁ గనకశైలనితంబ

ము ధిక్కరించి పిక్కలచెలువంబుచే మరునికా
హాళకాండధూళిక౯ హసించుదో,హలకేఁగలట్టితల్లి
మహిషా... 40

చ. వికసిత కింశుకప్రసవవిశ్రుత తామ్రపటాభిగుప్తస
క్థిక మృదుభావలక్ష్మిపరికీర్తిత కుంకుమపంకలిప్త
హా,స్తికకరలక్ష్మిఁ గేర శివదేవుని గేహిని వైనలో
కనా,యకివిగదమ్మ యమ్మ మహిషా... 41

చ. జయజయ దేవతామణివిశాలసమంచితపీఠవా
సినీ,జయజయ గంధసారఘనసారసుధారసమంజు
భాషిణీ,జయజయ శంకరార్ధతనుసంగవిలాసిని భా
స్వరాప్సరో, హాయముఖసన్నుతాంగి మహి
షా... 42

చ. జయ జనయిత్రి శోభనవిశాలసుగాత్రి తుషారవ
చ్ఛిలో, చ్ఛ్రియవరపుత్రి నిత్యజలజప్రసవాంచిత
నేత్రి సత్కృపా, నయరసపాత్రి నిన్నిఁక ననార
తముం భజియింతు నన్ను న,న్యయదయఁ జూడ
వమ్మ మహిషా... 43

ఉ. ఆదరమొప్ప శంకరుని యర్ధశరీరము నాశ్రయిం
చి భా,గ్యోదయలీల మాధవునిసోదరివన్నప్రసిద్ధి
గాంచి య,ష్టాదశపీఠముల్ భువిప్రసన్నతకెక్కి
జగంబులేలు న,మ్యాదిమశక్తివీవె మహిషా...

ఉ. సోదరి వంబుజాక్షునకు శూలికి నేలికసాని వమ్మ
వా, వేదికి ముద్దుకోడలవు విష్ణుపతి ప్రియమాత
వెన్నఁ,గా నీవయ చేఁగదా నిఖిలనిర్జరకోటులకుం
జయంబు న, న్నాదృతి సేయవమ్మ మహిషా...45

ఉ. తోరమెలర్పఁగాఁ గనకదుర్గయనన్ బురుహూ
తికాంబనా, నాఁగయ జోగులాంబ భ్రమరాంబ
యనన్ మొదలైనలీల లిం,పార వహించి కాంచి
మొదలైనపురంబులనిల్చి విన్నపం,బారసి ప్రోతు
వమ్మ మహిషా... 46

చ. ఘనముగఁ గాశికాపురిని గాంచిన నుజ్జయినిం?
బురాపురం, బున బెజవాడలోనఁ బరిపూర్ణకృపా
రసపుణ్యమూర్తివై, జననుతకీర్తిచే నిలుచుచా
డ్పున నాహృదయంబునందు నీ, వనయము నిల్వ
వమ్మ మహిషా... 47

ఉ. హారిబలప్రభావమున హైమవతీ బగళాముఖీ
ప్రచం, డారణభైరవీ ప్రముఖనామములన్ నవ
కోటిరూపముల్, ధీరతఁ దాల్చి ముఖ్యముగ దీ
కొని లోకము లేలునట్టి కా, మారివధూటివీవు
మహిషా... 48

చ. అకలుషపారిజాతనగ మల్లిన మొల్లపునాగవల్లి
నా, సుకరముగాఁగ శంభుని విశుద్ధశరీరము

గాఁగలించి వజ్రకళను శక్రనీలమణి ప్రబ్బినరీతిఁ
దనర్చునిన్ను బ్రహ్మకుఁ దరమా నుతింప
మహిషా... 49

ఉ. చేకొని నీసతీత్వము ప్రసిద్ధిగ సార్థతదాల్చఁ బ్రా
ణనాథాకృతి నాశ్రయించుతఱి నర్మిలిలోఁగు
ను నంతకంత స్వల్పాకృతిఁ బూని దీనికి మహాం
బునిధిఁ జలజాప్తజాప్రవాహాకృతి సాక్షిగాదె
మహిషా... 50

చ. ముకురము కేలఁ బూని నిజమూర్తిసమాశ్రితస
త్స్వరూపభావకము పరీక్షఁ జూపి మగవారలస
న్నిధి నాఁడువారియో, మిక యది యెంతమాత్ర
మని మేలపుమాటలచేతఁ బ్రాణనాయకు నల
రింతువమ్మ మహిషా... 51

ఉ. శోభితమౌ జపస్ఫటికసూత్రముద్రిప్పుచు పుస్త
కంబు లీలాభృతయోగదండము విలక్షణ మొప్పఁ
గదంబవల్లికో, ల్లాభము క్రింద నాత్మకమలంబునఁ
దారకనామమంత్ర మ్మహా భజియింతు వమ్మ
మహిషా... 52

ఉ. ప్రేమదలిర్ప నందియును భృంగి మొదల్ గవనాట
సిద్ధులు, ద్ధామత నాడఁ జూచుచుఁ బృథగ్విధిఁ
జూతువు మూఁడులోకముల్, నీమది లోకరక్ష

ణవినిద్రము భక్తజనావనక్రియా, యామదయా
భిరామ మహిషా... 53

చ. ఇభముఖకార్తికేయులను బిడ్డలు పుత్త్రుల పిమ్మ
టన్ భవత్ప్రియపుఁడ లాఁతిగాఁ దలఁపఁ బోఁడి
యౌ తల్లివి గావునన్ సదా, విభవము వేఁడినాఁ
డఁ గనువిచ్చి కనుంగొనికొ మ్మటంచు నా,యభి
మత మీయరమ్మ మహిషా... 54

ఉ. వేదపురాణశాస్త్రములు వేయుముఖంబుల నిన్
భజించు న, వ్వేది యెఱుంగఁజాలఁ డతివిశ్రుత
మైనభవత్ప్రసాద మా, పాదన మాచరింతువు
కృపారసదృష్టిని గారవించి యిం, ద్రాదులకున్
శుభంబు మహిషా... 55

ఉ. లోక మనేకలీలల విలోభము లేక భరింతు వా
శ్రితో, త్సేకశుభంబు నీకరుణచేత ఫలించుచు
నుండు దేవతా, నీకము నీకుటుంబ మిది నిక్కము
నిన్ను భజించుపట్ల న,వ్యాకులబుద్ధి నిమ్ము మ...

చ. సురలకు జీవకఱ్ఱవు త్రిశుద్ధిగ మౌనిజనాళికిన్
సుధా,సరసివి దీనపోషణవిచారము నీకుస్వభావ
సిద్ధమై, పరగినచిహ్నమాఁగద ప్రసన్నవు నీవనిన
మ్మినాఁడ నన్నరసి భరింపవమ్మ మహిషా.... 57

ఉ. ముప్పదిమూఁడుకోట్లసురముఖ్యులు మౌనులు చేరి

కొల్వ కక్షా, తెప్పల సత్కృపారసము నింపుచు
సంపదలిచ్చుతల్లి ని,న్నెప్పుడు సంస్మరింతు ప్రియ
మేర్పడ మన్ననసేయవమ్మ మా,యప్పవు నీవ
సుమ్మ మహిషా... 58

ఉ. ఈధరణీతలంబున నిం కెవ్వరు సత్కరుణానుభూ
తిచే, సాధులబ్రోచుసాధకులు సత్యము మజ్జన
యిత్రివైతి వో, భూధరరాజపుత్త్రిమణిభూషణ
భూషితసన్నుతాంగి వి,ద్యాధర పూజితాంఘ్రి
మహిషా... 59

ఉ. నీమహనీయ తేజ మదనీరజబాంధవు నిగ్రహించు
నీ, తామరసప్రసూనముఖధన్యత జాబిలి మేల
మాడు నీ,భూమదయారసం బమృతపూరము నే
రము లెంచుచుండు నో, శ్యామలకోమలాంగి
మహిషా... 60

ఉ. మిక్కిలిసత్కృపన్ దృణము మేరువుచేసెడితల్లి
వౌటచే, నక్కట పెక్కుసంపదల కాసయొనర్చి
తినమ్మ మ్రొక్కుటల్, నిక్కమునమ్మ నీచరణనీ
రజముల్ శిరసావహింప నా,కక్కఱసొమ్ములమ్మ
మహిషా... 61

ఉ. కారణమూర్తివీవు మురఘస్మరసోదరి నీకృపారస
స్ఫారనిరీక్షణస్థితి నఖశ్వరకోటులు వృద్ధిగాంతు

రిం,పారఁగ నీవయొద్దడ మహర్షులకెల్ల నిరంతరం
బు నీ,హారకుభృత్కుమారి మహిషా... 62

ఉ. బంధురతారహారచయభాసితకంధర యోమదం
బ యో,సింధురయాన యోమణివిశేషకలాప
లసద్భుజాగ్ర యో,గంధిలపుష్పదామ పరికల్పిత
కైశిక యస్మదీయభా,వాంధత మాన్పవమ్మ మ
హిషా... 63

ఉ. దేవకుటుంబినీమణులు దిక్పతికాంతలు మ్రొక్క
చెక్కులక్,వావిరివ్రాయుపత్త్రిక లవశ్యము సస్వ్ర
మటన్న శంకచే, భావన సేయు నిర్ఘగలపాదనఖేం
దువులొప్పుతల్లి ర,మ్యా వనటల్ నశింప మహి...

చ. హరిహయముఖ్యదిక్పతు లహర్నిశ మానతి
సేయఁ దన్మనో, హరమకుటాగ్రవజ్రఘృణు
లర్ఘ్యము పాద్యము గంధ మక్షతల్, నెరివిరు
లంచుఁ జాలఁ గరుణింతువు నమ్మినవారిపట్ల నీ,క
రమర లేదు సుమ్ము మహిషా... 65

చ. మహతివహించి నారదుఁడు మంధరమధ్యమతార
కంబులన్, బహుళములైనగీతములు బాడఁగ
నచ్చరలాడఁగా శుభా,వహముగ నోలగంబమరి
వత్సలతం జగమేలుతల్లి ని, న్నహరహముం
భజింతు మహిషా... 66

చ. వినుతముకుందకుందముఖవేష్టితవై యమరీభుజం
గకోప్రన లిరువంకలంగొలువ భైరవసేవితవై
తనర్చి హిమాచ్ఛనకృప సింహపీఠికవసించి జగత్త్ర
యమేలుతల్లి నిన్నసుదినముఁ భజింతు మ...

చ. వరుసదలిక్స తారకులు హాసమొదల్ గలశ
క్తులుఁ సముద్ధురగతి సప్తమాతృకలు తుంబు
రునారదముఖ్యులుఁ భవచ్చరణము లాశ్ర
యింప ననిశంబుఁ గుతూహలలీలచే మనోహ
రత వహించుతల్లి మహిషా... 68

చ. సకలవచోవిశారదము చంచుకళాజితబంధుజీవకిం
శుకము శుకంబు పాణిపయి శోభిలి చాటువులు
గ్గడింపఁ దత్ప్రకటితవాక్యమాధురికి భావము
నఁ ముదమందుతల్లి నిన్నకలుషభక్తిఁ గొల్తు
మహిషా... 69

ఉ. కారణమీవమాకు మముగావ మటంచుఁ దలం
చినంతనే, ఘోరరణస్థలిఁ దనుజకోటులగీటణఁ
గించి మించునీశూరత యేమిచెప్ప బలసూదన
ముఖ్యుల నిర్వహించి చెన్నారఁగఁ జేసినావు
మహిషా... 70

ఉ. ఊర్జితసంపదల్ ప్రియమునొంద నొసంగి దయా
రసైకసమ్మార్జన మాచరించి నను మన్ననసేయఁ

గదమ్మ సర్వథా,వర్జితకల్మషుండనయి వర్థిలఁజేయఁ
గదమ్మ సాత్వికో,పార్జితకీర్తులిమ్మ మహిషా...71

చ. అమర భవత్పదాబ్జముల కానతులై నుతిసేయు
వారికిన్, సముచితధర్మసంగ్రహణసత్వవిచారప
రోపకారకా, ర్యములయెడాట మందు ననయం
బు జయంబులెగాని యంతరా, యము లివి లేవు
సుమ్ము మహిషా... 72

ఉ. ఎంతని సన్నుతింతు నిఁక నేగతి నీపదపల్లవంబు
ల,ర్చింతు భవత్కృపారసవిశేషము లేగతిఁ గాం
తు జాడ్య మిఁక,నెంతనరాదు నామది కవాసహా
నంబు వహించుభారకం, బంతయు నీదె సుమ్ము
మహిషా... 73

ఉ. మందుఁడ భావిదర్శనసమర్థుఁడఁ గాను భవత్ప్రభా
వముల్, పొందుగ సంస్మరించుటకు బుద్ధిదలిర్పదు
జ్ఞానహీనుఁడన్, నందనుపట్ల తల్లి కొకనాఁడును
నేరము లగ్గమౌనె నా,యందును నట్ల నీవు
మహిషా.... 74

చ. ఖలులకు వేయుసంఖ్యలముఖంబులు వేయుభుజా
యుతం బసం,ఖ్యలుకరవాలముల్ గలుగఁగన్పడు
చుండువు శిష్టకోటికా, దుష్టుల కమృతస్వరూప
ము కడుం బ్రకటింతువు సత్కృపన్ ద్విధా, య
లరెడుతల్లి వీవు మహిషా... 75

ఉ. ఈత్రిజగంబు లేలుటకు నీశ్వరి వీవు విమర్శనీ
యగా, మాతృకవీవు సంతటికి మానులు వేల్పు
లు నీప్రభావముల్, నేతురె సన్నుతించుటకు
నీవిభుఁ డాదిమదైవమూర్తి నీ,ఖ్యాతిమహౌఘ
నంబు మహిషా... 76

ఉ. అప్రతిమాభిమాననిధివర్ధులకర్థ మొసంగుపట్లు నీ,
సుప్రథితప్రభావగుణశుద్ధికృపారసమిశ్రితంబు వి,
శ్వప్రభువామభాగమున శాశ్వతరీతిఁ జరించు ని
త్యస,త్యప్రసవాంబ వీవు మహిషా... 77

చ. అనిమిషకోటికై రణసహాయముగైకొని నిల్చి జి
హ్వాచే, దనరంగ రక్తమూర్పుఁగొని తత్పునరుద్భ
వరీతి మాన్పుదుఙ్, సునిశితదంతకోణముల శుం
భనిశుంభుల ద్రచ్చినట్టిని, న్నునిశము సంస్మరింతు
మహిషా... 78

ఉ. భానుఫలంబుగాఁ దలఁచి పావనిమ్రింగి తదుష్ణఁ
గ్రాఁగుచుఙ్, గ్లానివహించి వ్రాలుచునెడఁ గంధి
నెదుర్కొని పట్టి అమ్మునఙ్, బూని తనూజుఁ
డందుఁ జలముఙ్ బలమిచ్చి కృపం బయోరసం,
బానఁగ నిచ్చినట్టి మహిషా... 79

చ. భృశకలిశైకభక్తి నినుఁ జేర్కొని పూజలొనర్పఁ
దన్మనో,వశత వహించి పుత్త్రుఁడనువత్సలభావము

నించి మించి ప్రా,యశముగఁ గాళిదాసుని మ
హాకవిగా నొనరించినట్టినీ, యశము నుతింతునమ్మ
మహీంసా... ౮౦

ఉ. సీరధు లేదు నొక్కటిగ నిండినయంతటికన్న మి
న్నయై, పారములేని నీకరుణఁ బ్రస్తుతిఁ జేయఁద
రంబె యేరికిన్, సారగణాహిజాలమనుజవ్రజసం
చితసంపదాగమ, ద్వారము నీసమర్చ్యమహీంసా...

ఉ. చిత్రవిచిత్రవైఖరులఁ జేకొని భక్తుల నావరించి
సర్వత్ర మహాత్మ్యధీత్వఫలవైభవకార్యవిశుద్ధు
లిచ్చు సా, విత్రియు నాసరస్వతియుఁ బృథ్వియు
వైష్ణవియున్ భవాని గా, యత్రియునాఁగ నీవె
మహీంసా... ౮౨

ఉ. అంబుధిసప్తకంబు బలమై జలముబ్బి జగద్వినాశ
మై,నం బరికించి కంధరమునన్ బ్రియఁ గైకొని
వారణాసి తూ,లంబుననుద్ధరించి ప్రబలస్థితి శాశ్వ
తమైన శ్రీప్రసూ,నాంబవు నీవు కావె మహీంసా...

ఉ. ఏయెడఁ జూచినం గలదె యింకొకప్రాపకమర్థిక్కో
టికిన్, బాయక తల్లివై సకలభాగ్యము లిచ్చిన నీ
వె యీవలేన్, శ్రేయములైన నీవె కులశీలవిశే
షములైననీవె దీర్ఘాయువులైననీవె మహీంసా...

ఉ. కొండలపిండుదండిదొరకూఁతురివై కరివేల్పు

తోడవై, తిండికి మెండు చేదుగల తెల్లని సామికి
గేస్తురాలవై, దండిగ నాలుగైదు మొయిదాలువు
కోటులనీటుబూవి బ్రహ్మాండము లేలుతల్లి మహి
షా.... ౮౫

ఉ. ఎంచి తలన్ మెలంగుచెద లేటిని గొంచక మంచు
కొండపై, డించి తపంబుసల్పెడికడిందివిగావున
నీకు సాము మేన్, బంచెదు వేల్పుదెందమనుపా
లకుళంబున నోలలాడురా, యంచవు సుమ్ము నీవు
మహిషా... ౮౬

ఉ. గంగయొడన్ విరాళి యధికంబగునీతని కంచు
నెంచి సర్వాంగములన్ సువర్ణనలినాచిత్రిజాహ్ని
సురల్ తరంగలీ, లం గనుపట్టు శరాలికిఁ జలంబో
నరింతువు నీ వగణ్యవు, శర్వాంగనవోగదమ్మ మహి
షా... 87

ఉ. ఉల్ల మెలర్ప నిన్గొలుచుచుండెడిపుణ్యులపట్ల నె
వ్వారే, ప్రల్లదులై శఠత్వమునఁ బాపపుఁబల్కులు
పల్కుచుండ్రో యా, కల్లరులన్ వధించుటకుఁ గ
న్నెఱసేయకమాన విజ్జగం, బల్లలనాడునట్లు మహి
షా... 88

ఉ. సన్నుతిసేయఁగాఁదరమె చక్కని కాటుకకంటి
చూడ్కి యు, త్యున్నతమై కురంగము సముజ్జ్వ

లతం బ్రకటింపుచుండఁగాఁ, బున్నమచందమా
మవలెఁ బొల్చి పయోజములన్ హసించునీ,యు
న్నవనెమ్మొగంబు మహీపా... 89

చ. ఘనమగుమీనరూపమునఁ గన్నులుసూర్మతఁ జేఁ
బ్రపాదముల్, తనరుమృగేంద్రవృత్తి నవలగ్న
మునెన్నిన నెన్ను నేమొ య,వ్వనజదళాక్షుఁ డో
క్కరుఁడు వారల కన్యలకెన్న నౌనె నీ, యనుప
మసౌష్ఠవంబు మహీపా... 90

చ. ప్రకటితవజ్రరేఖగలపాదతలంబునఁ గాసరాసు
రం,గకవికశృంగముల్ సురుముగాఁ దునుమా
డుచు: ద్రొక్కిపట్టిపా,యక మృగరాజునెక్కి
కొలువై యలరారెడినిన్నుఁ బూజసే, యక
యుఁకమాన సుమ్ము మహీపా... 91

చ. హాలకులిశాంకచిహ్నితము లంచితవర్తులశుద్ధపా
ర్ష్ణికం, బులు ఘనవిద్రుమోపమసముజ్జ్వలగుల్ఫ
ము లభ్రతారకా,కలితనఖాంకురంబు లభిగణ్య
ములైనభవత్పదంబు లిం, పలర భజింతునమ్మ మ
హీపా... 92

ఉ. దభ్రత యింతలేక సతతంబుభజింతు భవత్పదాబ్జ
ముల్, శుభ్రకళాకలాపపరిశోభితహాస్యముఖా
రవింద యో,విభ్రమహావభావరస వేల్లితసంభ్రమ

శాంభవాత్మ రౌహా,యభ్రసమావలగ్న మహి
షా... 93

ఉ. ఆతతవేదశాస్త్రమహిమాన్వితులై విలసిల్లుకుం
భభూ, గౌతమముఖ్యు లేర్పఱుపఁగా నరు నీవిల
సత్ప్రభావ ము, జ్ఞాతను నేను గాంచఁగలనా
దయచేసి కృతార్థుఁ జేయు వి, ఖ్యాతికి నీవసుమ్ము
మహిషా... 94

ఉ. నీమహిమంబు లెన్నుటకు నీరజసంభవుఁడైనఁ
బూనలేఁ, డే మనుజుండ సత్యగుణహీనుఁడ దీ
నుఁడఁ బూననేర్తునే, మామకసాపరాధవిధి మా
న్పుట కెల్లను నీదెభార మో,హైమవతీమదంబ
మహిషా... 95

ఉ. అక్కమలాసనాదులకు నైనఁ బరీక్ష యొనర్పరా
ని నీ,వెక్కడ నీయశోజలధి యెక్కడఁ దత్తద
గాధశోధనం, బెక్కడ నాకు నెంచఁ బడుటెక్క
డ యిట్లు నశక్యసాహసం, బక్కజమౌఁగదమ్మ
మహిషా... 96

చ. హరిహయశాఖి లేఖిని మహాంబుధి కజ్జలపాత్ర
భూతలాం,బరములు సంపుటస్థలులు పంకజసంభ
వమూర్తివక్త్రలే, ఖరిహరిదశ్వుఁ డట్లయినఁగాని
లిఖింపఁదరంబె నీమనో, హరగుణజాలసంఖ్య మ
హిషా... 97

చ. నిరతము నీకథామృతము నిశ్చలతన్ భజియింపఁ
గంటి నీ, చరణసరోరుహాంబులకు సాగిలి మ్రొ
క్కులిడంగఁగంటి నీ, పరమదయారసప్లుతికిఁ బా
త్రుఁడనైతి నిఁకేమిశంక నా, కరయఫలించెఁ గో
ర్కి మహిషా... 98

చ. నిను వినుతింతునంచు నొకనిక్కువు మిక్కిలిసత్క
విక్రమం,బునఁ బనిపూనినాఁడఁ జలమూని పిపీ
లికకొండఁదొల్పఁబూ,నినగతిగాదె యింతటికి నీ
కృప భక్తులపై సుధారసా,యనము నిజంబుసుమ్మ
మహిషా... 99

ఉ. వారిజసంభవాద్యమరవర్గ మనర్గళలీల నీకథల్
ధీరత నాగమార్థఫణితిన్ నిరతంబు గృతుల్ ర
చింపఁగా, నే రచియించునల్పకృతి నీకిది గణ్య
మె యైనఁగాని నీ, కారయ తుల్యబుద్ధి మహి
షా... 100

ఉ. శ్రీరమణీవిశేషగుణచిహ్నితపీవృభవత్కృపాప్తిచే
ధీరుఁడ కశ్యపాన్వయుఁడ దిట్టకవీంద్రుఁడ రామ
చంద్రుఁడన్, గారవమొప్ప వృత్తశతకంబు రచిం
చితి దీని సన్మణీ, హారముగా గ్రహింపు మహి
షాసురమర్దని పుణ్యవర్ధనీ. 101

మహిషాసురమర్దనిశతకము సంపూర్ణము.